


# సూర్య

19 వ వసంతంలోకి ...

www.suryaa.com


కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,24 అక్టోబర్ 2025

8 పేజీలు


## ఉపకులపతిగా ఆచార్య మునిరత్నం బాధ్యతలు స్వీకరణ





**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తెలుగు భాషా పరిరక్షణకు అంకితభావంతో కృషి- స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునరంకిత మవుతున్నానని ఉపకులపతి డి.మునిరత్నం నాయుడు పేర్కొన్నారు. గురువారం ఉదయంరాజమహేంద్రవరం స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా ఆచార్య డి.మునిరత్నం నాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు,సిబ్బంది, సాహిత్య వేత్తలు పాల్గొన్నారు. ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆచార్య డి.మునిరత్నం నాయుడు మాట్లాడుతూ,తెలుగు భాషాపరిరక్షణ, అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని, ఈ సందర్భం గా తనకు ఎంతో ప్రేరణనిచ్చిన స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు గారి ఆశయ సాధనకు పునరంకితమవ్వడం తమ అదృష్టమని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ గారి మానస పుత్రిక అని, ఆయన కలలలోని తెలుగు తల్లి గౌరవం పెంచే ఆవిష్కరణలలో ఒకటని గుర్తుచేశారు. తమిళనాడులో తమిళ విశ్వవిద్యాలయం స్థాపనకు స్ఫూర్తిగా, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మొదట మహిళా విశ్వ విద్యాలయం, అనంతరం తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమానాభివృద్ధి దృష్ట్యా రాజ మహేంద్రవరం, శ్రీశైలం, వరంగల్, హైదరాబాద్‌ల లో విభిన్న పీఠాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మొదటి ఉపకులపతి ఆచార్య దోణప్ప శతజయంతి ఉత్సవాలుఈ ఏడాది నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయం పరిధిలో 22 విభాగాలు ఉన్నాయని, అందులో భాషా పీఠం,చరిత్ర -సంస్కృతి పీఠంముఖ్యమైనవని పేర్కొన్నారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నామని, రాజమహేంద్రవరం కేంద్రం లో తెలుగు ఎం.ఏ., శ్రీశైలంలో సంస్కృతి, చరిత్ర విభాగాల్లో ఎం.ఏ.,పీహెచ్‌డీ, అలాగే కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో

- తరువాయి 2లో..

## రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలసిన ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని పలుగ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు.కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి కోసంనిధులు మంజూరు చేయాలని ఆయనను కోరారు.దినదిన ప్రవర్ధమానం గా వెలుగొందుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోవాల నిఆహ్వానం పలికారు.రావులపాలెంజాతీయ రహదారి నుంచి వాడపల్లివరకు ఏటిగట్టు రహదారి నిర్మాణా నికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలోనివివిధగ్రామాల్లో12రోడ్ల నిర్మాణం కోసంరూ. 18.33కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు.గోదావరిడెల్టా ఆధునీకరణ పనులకు నిధుల మంజూరుకు కృషిచేయాలని కోరారు. ఉప ముఖ్య మంత్రిపవన్‌కళ్యాణ్ ఆయాఅంశాలపట్ల సానుకూలం గా స్పందించారని బండారు తెలిపారు.



## కాకినాడలో యూత్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

### - కేంద్ర మంత్రిని కోరిన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రం కాకినాడలో కేంద్ర ప్రభుత్వ యూత్ హాస్టల్ పథకం కింద అధునాతన సౌకర్యాలతో యూత్ హాస్టల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవియాకు లేఖ రాశారు. సముద్ర తీరప్రాంతం ఉన్న కాకినాడనగరం పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు,

- తరువాయి 2లో..



## సోలార్ పవర్ ప్లాంట్లు వల్ల ఆర్థికలబ్ధిని పొందవచ్చు

### - కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** పురపాలక సంఘాల పరిధిలో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా అనేక రకాల ప్రయోజనాలు, ఆర్థిక లబ్ధిని పొందవచ్చు నని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు ఏపీ ఈపీడీసీఎల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ బ్యాంకు ప్రతినిధులు మున్సిపల్ అధికారులు, ఓస్ట్రిచ్ సోలార్ సిస్టమ్స్, విఆర్ఎం, ఆర్కా సొల్యూషన్స్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన సోలార్ ప్లాంట్లు ఏర్పాటుతో విద్యుత్ అవసరంలో పూర్తిభాగంస్వయంగాఉత్పత్తి చేసుకోవచ్చునన్నారు. కౌన్సిల్ తీర్మానంతోయూనిట్ మంజూరు చేయించుకుని సాంప్రదాయేతర పునరుత్పాదక ఇంధన వనరులు వినియోగం ద్వారా పర్యా వరణహిత మైన నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను పొందవచ్చునన్నారు. సోలార్ ఎనర్జీ వల్ల కర్బన ఉద్గారాలు తగ్గుతాయన్నారు,

- తరువాయి 2లో..

## జాతి సమైక్యత కోసం వన సమారాధన

### - వన సమారాధన పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి
### - రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేద్దాం : మంత్రి సుభాష్

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అమలాపురంలో జరిగే ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ కార్తీక వనసమారాధనను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. అమలాపురంలోని కొంకాపల్లి ఎత్తురోడ్డు వద్దగల శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద జరిగిన సన్నాహక సమావేశంలో మంత్రి సుభాష్ ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, శెట్టిబలిజ సంఘం పెద్దలు వాసంశెట్టి సత్యం తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా, జాతి ఐక్యత కోసం ప్రతి ఏడాది భారీ స్థాయిలో కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. ఐక్యతతోనే రాజ్యాధికారం సాధించుకోవడం సాధ్యమన్నారు. శెట్టిబలిజ జాతి పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయ సాధనకు పునరంకితమవుదామన్నారు.వచ్చే నెలలో తాను ప్రకటించిన కోటి రూపాయల విరాళాన్ని ఎస్ఏఎఫ్ నిధికి జమ చేస్తానని అన్నారు. కొంతమంది రాజకీయ స్వార్థపరులు తమ స్వలాభం కోసం తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని,వాటిని తిప్పి కొడుతున్నాన న్నారు. అలాంటి వారికి ప్రజలే బుద్ధి, గుణపాఠం చెబుతారన్నారు. కుల ఐక్యత వల్లే తనకు మంత్రి పదవి వచ్చిందని సగర్వంగా చెప్పారు. జాతిని తాకట్టుపెట్టే నేతలను దూరంగా పెట్టాలని



- తరువాయి 2లో..

# పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీలు..





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పెదపూడి,గొల్లపాలెం పోలీస్ పోలీసు స్టేషన్లను ఆయా పోలీసు స్టేషన్ ఎస్సై,సిబ్బందితో మాట్లాడి, పోలీసు స్టేషన్ రికార్డ్స్ ను పనితీరును పరిశీలించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను సానుకూలంగా స్పందించి, ఆయా సమస్యలను పరిష్కరించేలా సిబ్బందిపనితీరు వుండాలని సూచించారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో చెడునడత కలిగినవారిని అనగా రౌడీ షీటర్లు, సమస్యాత్మక వ్యక్తులపై నిఘా ఉంచి ముందస్తు చర్యగా మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బౌండ్ ఓవర్ చేయించాలని సూచించారు. సైబర్ నేరము జరిగిందని వచ్చిన పిర్యాది దారులతో సామరస్యంగా మాట్లాడి వారికి సరియైన సలహా ఇచ్చి దిశా నిర్దేశం చేయాలని సూచించారు.పెదపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి మరియు పగలు కన్నపు నేరముల గురించి ప్రజలకు సరియైన అవగాహన కల్పించి, ఎవరైనా వారి వారి ఇళ్లకు తాలములు వేసి ఏదైనా ఊరు వెళ్ళే ముందు LHMS (Locked House Monitoring System) గురించి తెలియజేసి దిశా నిర్దేశం చేయాలని సూచించారు.పెదపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏమైనా జూదములు అనగాపేకాటలు, కోడిపందెములు, అశ్లీల దృశ్యాలు మొదలైన వాటి గురించి ముందస్తు సమాచారము ను సేకరించి అధికారులకు తెలియజేయాలని సూచించారు.సిబ్బంది సంక్షేమం అడిగి, వారి శాఖాపరమైన,వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఆయా సమస్యలను తక్షణం పరిష్కరిస్తానని తెలిపారు.ఎస్బి డీఎస్పీ కెవివి. సత్యనారాయణ,రూరల్ సీఐ చైతన్య కృష్ణ, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు

## అల్పపీడన ప్రభావంతో పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**– ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నందున పెద్దాపురం మండలంలో అందరు పంచాయతీ కార్యదర్శులు ఆయా పంచాయతీల పరిధిలో అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ, డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డిలు ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా పంచాయతీ కార్యదర్శులతో వర్చువల్ మీటింగ్ నిర్వహించి, వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినచో త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా ప్రతి పిడబ్ల్యూఎస్ ట్యాంకుల వద్ద జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, గ్రామాలలో లోతట్టు ప్రాంతాలలో మరియు శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉన్న ప్రజలు అప్రమత్తతలో భాగంగా సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో భాగంగా చర్యలు తీసుకోవాలని, గాలుల కారణంగా చెట్లు నేలకొరిగినచో వాటిని తొలగించుటకు సరిపడా సిబ్బందిని, ట్రీ కట్టర్లను ఏర్పాటు చేసుకోవాలని, వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు ఎవరు బహిరంగంగా, చెట్ల క్రింద ఉండకుండా ముందుగా ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే శానిటేషన్, పారిశుద్యంపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని వారు ఆదేశాలు జారీ చేశారు.

## సిసిబి చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సొసైటీ చైర్మన్ కేశవ్

**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు)ని రాజవొమ్మంగి సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలసి దుస్సాలువతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రస్తుత రాజవొమ్మంగి సొసైటీ గురించి వివరించి గతంలో తీసుకున్న లోన్లు పెంచడం అలానేకొత్త లోన్లు మంజూరు చేయాలని కోరినట్లు చైర్మన్ కేశవ తెలిపారు. త్వరలోనే లోన్ అమౌంట్ మంజూరు చేస్తామని డిసిసిబి చైర్మన్ హామీ ఇచ్చినట్లు కేశవ్ వెల్లడించారు.



## ఆడ పిల్లలు బహుమతులకు ఆకర్షితులు కావొద్దు

**-ఎస్ఐ శివ నాగబాబు**



**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** ఆడపిల్లలు బహుమతులకు ఆకర్షితులు కాకుండా ఉండాలని గండేపల్లి ఎస్ఐ శివ నాగు అన్నారు. బంధువులు, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే బహుమతులకు లోను కావద్దని, తమ అవసరాలను ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. విద్యార్థినులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నతంగా ఎదగాలని ఎస్ఐ కోరారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా"గురువారం గండేపల్లి గ్రామంలో ఉన్న జడ్పీ హై స్కూల్ లో ఉన్న బాలికలను పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి ఓపెన్ హౌస్ నిర్వహించి, వారికి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించి, అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఏమి ఇచ్చిన తీసుకోవద్దని, వారి ప్రలోభాలకు లోను కావద్దని అవగాహన కల్పించి, అదేవిధంగా స్టేషన్ లో ఉన్న లాకప్ మరియు విహెచ్ఎఫ్ సెట్ పనిచేయు విధానం, సెట్ ద్వారా మాట్లాడే విధానము గురించి మరియు ఇతర విషయాలపై అవగాహన కల్పించారు.

## సోలార్ పవర్ ప్లాంట్లు వల్ల ఆర్థికలబ్ధిని పొందవచ్చు

మొదటిపేజి తరువాయి

పర్యావరణానికిఎంతగానో మేలు జరుగుతుందన్నారు. గ్రీన్ మున్సిపాలిటీగా గుర్తింపు పొందే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎస్సీ బి.రాజేశ్వరి, ఎల్డిఎం కేశవ వర్మ, ఓట్టిక్ సోలార్ సిస్టమ్స్ ప్రతినిధి రాజేష్ గ్రంధి, వి.ఆర్.ఎం, ఆర్కా సొల్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతి సమైక్యత కోసం వన సమారాధన

మొదటిపేజి తరువాయి

ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ ఇటీవల రాజమండ్రిలో పదవతరగతి పరీక్షలలో 500 పైబడిన మార్కులు సాధించిన ప్రతీ శెట్టిబలిజ విద్యార్థినీ, విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో శెట్టిబలిజ సోదరులకు తాను అండగా ఉంటానని ఆయన అన్నారు. ఆపదలో ఉన్న శెట్టిబలిజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని గుత్తుల మీరా కుమార్ తెలియజేశారు. ఈ వనసమారాధనకు ఉభయ గోదావరి జిల్లాలోని పలు మండలాలలో ఉన్న శెట్టిబలిజ సోదరీమణులకు వనసమారాధనకు వచ్చేందుకు వీలుగా ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతీ ఒక్కరూ కుటుంబ సమేతంగా విచ్చేసి ఈ వనసమారాధనను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. అనంతరం ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ కార్తీక వనసమారాధన ఆహ్వాన పత్రికను రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే కుడుపూడి సూర్యనారాయణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, గుత్తుల మీరాకుమార్, వాసంశెట్టి సత్యం, కడలి ఈశ్వరి, పెచ్చెట్టి విజయలక్ష్మి, మట్టపర్తి భారతి తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దొంగు శ్రీను, చొల్లంగి వెంకటరమణ, రాయుడు సత్యరుషి, చూట్టూరి పెదబాబు, ఉభయ గోదావరి జిల్లాలోని శెట్టిబలిజ సంఘ సోదర, సోదదీమణులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలతో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** అధిక వర్షాలతో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని గండేపల్లి మండల వ్యవసాయ అధికారిని లక్ష్మి రైతులను కోరారు. ఈ సందర్భంగా ఆమె విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు భారీ వర్షం కారణంగా రైతు తగు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ముఖ్యంగా వరి పంట కోయకుండా పిలిపివేయాలన్నారు . అలాగే కోసిన వరి ధాన్యమును తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఉపకులపతిగా ఆచార్య మునిరత్నం బాధ్యతలు స్వీకరణ

మొదటిపేజి తరువాయి

నృత్యానికి సంబంధించిన సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరమైన అడ్డంకులు అధిగమించి మిగిలిన కోర్సులు కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మానవ వనరుల నియామకాలలో భాగంగా రిజిస్ట్రార్, ఇతర ప్రధాన విభాగాల అధికారులను, ఇతర సిబ్బంది నియామకాలు పూర్తి చేసుకుని, 2026 జనవరి నాటికి పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించేందుకు సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగాతెలుగుభాషా అభివృద్ధికోసం పనిచేస్తున్న 400కిపైగా సంఘాల సూచనలు పరిగణనలోకి తీసుకుని, తెలుగు భాషను ప్రోత్సహించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు.అదే విధంగా నవోదయ పాఠశాలలు, సీబీఎస్ఈ పాఠశాలల్లో మూడవ భాషగా తెలుగు బోధన ప్రవేశపెట్టడం జరుగుతోందని వెల్లడించారు.

**-మాతృభాషలో విద్యా బోధనే ఎన్టీఆర్ ఆశయం**

**- గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, మాతృభాషలో విద్యా బోధన చేయాలనే దృఢమైన సంకల్పమే మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. ఇతర భాషలు నేర్చుకోవడం అవసరమైనప్పటికీ, విద్యా బోధన మాత్రం మాతృభాషలో జరగాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. రాష్ట్ర విభజన వలన కొంతకాలం ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నా, ప్రస్తుతం వాటిని అధిగమించి తెలుగు విశ్వవిద్యాలయం పునర్వైభవం దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ఈ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఆక్రమణలో ఉన్న భూములకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రారంభానికి ముందే బీటీ రోడ్డు పనులు చేయాలని భావించామని చెప్పారు.త్వరలో లైబ్రరీ అభివృద్ధి, ప్రాంగణంలో మౌలిక సదుపాయాల కల్పన, రహదారి అనుసంధానం, భవన మరమ్మత్తులు, పెయింటింగ్ వంటి పనులకు చర్యలు చేపడతామని వివరించారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, అవసరమైన గ్రాంట్ విడుదల చేయనున్నారని తెలిపారు.ఆసందర్శనకు ముందు చేపట్టవలసిన పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విశ్వవిద్యాలయాధికారులను కోరారు. యూనివర్శిటీ అభివృద్ధి కోసం తన పరిధిలో రూ.30 లక్షల నిధులు సమీకరించినట్లు తెలిపారు. భూములను సర్వే చేయించి, హద్దులు గుర్తించి కాంపౌండ్ వాల్ నిర్మాణం, విజ్ఞాన కేంద్రంగా ప్రాంగణాన్ని మలచడం, ఆక్రమణల తొలగింపు, సిబ్బంది – విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తన పరిధిలోనే అదనంగా రూ.50 లక్షల నిధులు సమీకరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర విభజనలో తెలుగు విశ్వవిద్యాలయం నష్టపోయిన సంస్థల్లో ఒకటని గుర్తు చేశారు. ఇంగ్లీష్ భాష అనుసంధాన భాషగా ఉపయోగపడవచ్చునిగాని, ప్రధాన బోధనా భాష మాత్రం తెలుగు కావాలని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలు మాతృభాషలోనే బోధన వ్యవస్థలు అమలు చేస్తున్నాయని ఉదాహరణగా పేర్కొన్నారు. తెలుగు జాతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలని సంకల్పించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు అన్నారు. తెలుగు భాష పరిరక్షణకు ఎన్టీఆర్ ప్రారంభించిన ఉద్యమమే ఈ విశ్వవిద్యాలయ స్థాపనకు మూలమని గుర్తు చేశారు. ఈ సందర్భంలో పీఠాధిపతి శ్రీశైలం ప్రాంగణం డాక్టర్ ముసుగు శ్రీనివాస్ రావు, పారిస్ తెలుగుపై పరిశోధన చేసిన డేనియల్ నెజర్స్, ఓ. ఎస్. డి. డాక్టర్ వి. నిరీక్షణ బాబు, తెలుగు విశ్వ విద్యాలయం ప్రముఖ కవి డాక్టర్. బిక్కి కృష్ణ, ప్రముఖ కూచిపూడి గురువులు దుర్గాప్రసాద్ రావు, ప్రిన్సిపాల్ కూచిపూడి,డాక్టర్ చింతారవిబాలకృష్ణ,తెలుగు విశ్వ విద్యాలయం మురళి రత్నాల, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో యూత్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

మొదటిపేజి తరువాయి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, అమలాపురం, రాజమండ్రి తదితర ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్న యువతకు ఉపయోగకరంగా ఉండేలా అత్యాధునిక హంగులతో కాకినాడలో యూత్ హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా స్థానిక యువతకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు, ఇతర రాష్ట్రాల క్రీడలు, స్టడీ టూర్, విజ్ఞాన విహార యాత్రలు కోసం వచ్చే యువతకు సురక్షితమైన వసతి కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# నకిలీ మద్యాన్ని విక్రయిస్తే ఉపేక్షించేది లేదు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తోందని, నకిలీ మద్యాన్ని విక్రయిస్తే వారిని ఏ మాత్రం ఉపేక్షించేది లేదని తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా స్పష్టం చేశారు. తెదేపా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశములో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక మద్యం విధానాన్ని తీసుకువచ్చి, నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. ముఖ్యంగా, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టేందుకు, నాణ్యతను తెలుసుకునేందుకు ప్రభుత్వం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్'ను రూపొందించిందని తెలిపారు. మద్యాన్ని కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను ఈ యాప్ ద్వారా స్కాన్ చేసి, తాము కొనుగోలు చేసేది నకిలీ మద్యమా లేక నాణ్యమైనదా అన్న విషయాన్ని తెలుసుకోవచ్చని శ్రీనివాస్ బాబా పేర్కొన్నారు. ఈ యాప్ వినియోగంపై ప్రతి గ్రామంలోనూ ప్రజలకు విధిగా అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.గత వైసీపీ ప్రభుత్వం 'జే బ్రాండ్స్' మద్యం పాలసీతో ఇష్టానుసారంగా నాసిరకం మద్యం అమ్మకాలు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడిందని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, ఎక్కడా డిజిటల్ చెల్లింపులు చేయకుండా, కేవలం నగదు (క్యాష్) రూపంలో మాత్రమే అమ్మకాలు చేసి, ఆ సొమ్మంతా తమ జేబుల్లోకి వేసుకున్నారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన మద్యం వివరాలన్నీ 'ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్'లో ఉంటాయని, మద్యం ఎక్కడ తయారైంది, ఎప్పుడు తయారైంది, ఏ కంపెనీకి చెందినది, ఎంత ధర వంటి అన్ని వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం నకిలీ మద్యం తయారీ ఎక్కడా జరగకుండా, అలాంటి మద్యం అమ్మకాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుందని, అందులో భాగంగానే క్యూఆర్ కోడ్‌తో కూడిన యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని శ్రీనివాస్ బాబా వివరించారు. ఈ సమావేశములో ఇవి నాయుడు, పెంకే సత్యనారాయణ పాల్గొన్నారు.

# నూతన జాతీయ రహదారి నిర్మాణ సిబ్బందికి వినతిపత్రం



ఎటపాక, మేజర్ న్యూస్ : నూతన జాతీయ రహదారి నిర్మాణ సిబ్బందికి టీడీపీ నాయకులు కనితి మధు, ఉండేటి రమేష్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కానితి మధు మాట్లాడుతూ ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీలో నూతన జాతీయ రహదారి నిర్మాణ పనుల వలన, లక్ష్మీపురం గ్రామంలో వాటర్ పైపు లైను పాడైందని వీధి పైపులైను త్వరగా ఏర్పాటు చేయాలి అని తెలియజేశారు. అలాగే నూతన జాతీయ రహదారి వలన లింగాలపల్లి గ్రామం మీదగా గతంలో రోడ్డు ఉండేదని, ఆ గ్రామానికి అనుకొని ఉన్నటువంటి మిగతా మూడు గ్రామాల ప్రజలు లింగాలపల్లి రహదారి వద్దకు వచ్చి బస్సులు ఆటోలు ఎక్కి ప్రయాణం చేసేవారని, ఇప్పుడు నూతన హైవే రహదారి నిర్మాణం వలన లింగాలపల్లి గ్రామం ఊరి బయట నుంచి హైవే నిర్మాణం జరిగిందని, సుమారు నాలుగు గ్రామాల ప్రజలు లింగాలపల్లి గ్రామం నుంచి నూతన జాతీయ రహదారి వద్దకు వచ్చి ప్రయాణం చేయవలసి ఉందని, వారికి ఆ ప్రయాణ ప్రాంతం పాయింట్ వద్ద రెండు నూతన బస్టాండ్లు నిర్మించాలని, అలాగే బూరుగువాయి తండా వద్ద కూడా నూతన బస్టాండ్ ఒకటి నిర్మించాలని వినతి పత్రంలో జాతీయ రహదారి నిర్మాణం సిబ్బంది నాగరాజుకి లక్ష్మీపురం తెలుగుదేశం పంచాయతీ కమిటీ సభ్యులు వినతిపత్రం ఇస్తూ తెలియజేశారు. వారు వెంటనే స్పందించి మీరు తెలియజేసిన విషయాలను పై సిబ్బంది తెలియజేసి మీ సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు




**ఎటపాక,మేజర్‌న్యూస్ :** ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ 46వ పుట్టినరోజు వేడుకలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. లక్ష్మీపురం రెబల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత కేక్ కట్ చేసి అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం లక్ష్మీపురం నాయకులు రంభాల నాగేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరైన వేడుక సభలో ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా రంభాల మాట్లాడుతూ ప్రముఖులకు అభిమానులుగా ఉండటం ఒక ఎత్తైతే వారి వారి ప్రత్యేక రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు.ఈ వేడుకల్లో రెబల్ యూత్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు రంభాల కార్తీక్, కణితి రాజు,వాసం రాము, జువ్వాల మధు, జువ్వాల సతీష్, వెంకీ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న విశ్రాంత ఉద్యోగుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈనెల 26వ తేదీన కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న పెన్షన్ భవనంలో ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పు జిల్లా బ్రాంచి గోల్డెన్ జూబ్లీ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో హాజరవుతారని చెప్పారు. గురువారం పింఛనుదారులు భవనంలో జిల్లా అధ్యక్షులు కే.పద్మనాభం, రాష్ట్ర సంఘం అధ్యక్షుడు పీఎస్-ఎస్ఎస్ఎస్ శాస్త్రిలు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మనాభం, శాస్త్రిలు మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ వేడుకలు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కొన్ని కార్యకలాపాలు సభ్యులకు స్వచ్ఛందంగా నిర్వహిస్తుందని వాటిని వివరించారు. ప్రతినెల క్రమం తప్పకుండా సభ్యుల సమావేశం నిర్వహించి చేసిన కార్యక్రమాలు చేయబోయే వాటిని తెలియజేస్తున్నామన్నారు. వచ్చే 2026 జనవరి, ఫిబ్రవరిలో సభ్యులకు లైఫ్ సర్టిఫికెట్లను జారీ చేస్తామన్నారు. అలాగే ప్రముఖులు, జాతీయ నేతలు జయంతులను ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. డిసెంబర్ 15 పింఛన్‌దారుల దినోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. కావున వేడుకలను పింఛనుదారులు కుటుంబ సభ్యులతో హాజరు కావాలని పద్మనాభం, శాస్త్రి లు కోరారు. ఈ సమావేశంలో జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి టీ.నూకరాజు, రాష్ట్ర సంఘం కార్యదర్శి షేక్ ఇబ్రహీం, అసోసియేషన్ల ప్రెసిడెంట్లు ఎన్.వెంకట్రావు, సిహెచ్.ఎన్.వి.సరోజిని, జిల్లా సంఘం కోశాధికారి వి.శేషగిరి, రాష్ట్ర కార్యదర్శి షాజిదా తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి గురువారం కృష్ణ జిల్లా గన్నవరం బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, వాణి దంపతులు కుటుంబ సభ్యులు రూ. 1,01,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు స్వామివారి దర్శనం చేయించి శేష వస్త్రములతో సత్కరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.


## పిఠాపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం: 63/2025-ఇ2 తేది. 23.10.2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు

పిఠాపురం పురపాలక సంఘమునకు సంబంధించి 30 వార్డులలో నూతన 45 వాట్స్, వీధి దీపముల ఏర్పాటుకు సాధారణ నిధుల నుండి 1 నెం. పనికి రూ.10.00 లక్షలతో ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా ఈ క్రింది తెలిపిన సైట్‌లలో టెండర్లు కోరబడుచున్నవి.

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ ప్రారంభ తేది :
23-10-2025 సాయంత్రం గం.4.30ల నుండి.

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ ఆఖరు తేది :
29-10-2025 సాయంత్రం గం.5.00ల వరకు.

మిగిలిన వివరములు https://tender.apeprocurement.gov.in నందు మరియు ఇతర వివరముల కొరకు సెల్ నెం. 9849906523 ద్వారా తెలుసుకొనవచ్చును.

సం./- పి.రాజు,
కమిషనరు,
పిఠాపురం పురపాలక సంఘం



సూర్య www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# కాకినాడ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి, రేపు మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు మరియు దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకుని నైరుతి మరియు దానికి అనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు. ఆ తర్వాత, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి మరియు దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వైపు కదులుతూ తదుపరి 24 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిందన్నారు. దీని ప్రభావంతో ఈ నెల 25 వ తేదీ వరకు కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలో అనేక ప్రదేశాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన వర్షాలు, ఆంధ్రప్రదేశ్ రాయలసీమ, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి 35 కి.మీ నుండి 45 కి.మీ వరకు 55 కి.మీ వేగంతో గాలివానతో కూడిన వర్షాలు మరియు రాబోయే 5 రోజుల్లో ఈ ప్రాంతం అంతటా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు భారీ వర్షాలను పర్యవేక్షించాలన్నారు. జిల్లా, డివిజనల్ & మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. అందువల్ల, జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహశీల్దార్లు తమ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను తెరిచి,భారీవర్షాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మరియు ప్రజల నుండి ఫిర్యాదులు/వినతులు స్వీకరించాలని ఆదేశించారు. కాకినాడలోని కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌లో పనిచేయడానికి కింది సిబ్బందిని నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. అక్టోబరు 23 మధ్యాహ్నం 2.00 నుండి రాత్రి 8.00 వరకు ఎస్.సాయి నరేంద్ర-9398866228, రాత్రి 8.00 నుండి ఉదయం 8.00 వరకు కొత్తపల్లి అనిల-9492345684, 24 శుక్రవారం ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 2.00 వరకు ఎండీ అహమద్ ఉన్నిసా- 9391957377, మధ్యాహ్నం 2.00 నుండి రాత్రి 8:00 వరకు ఎం.జాకబ్-8790723382, రాత్రి 8.00 నుండి మరనాడు ఉదయం 8:00 వరకు వి.తట్టేలు- 9000547852, 25 శనివారం ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 2.00 వరకు ఎన్.శ్యామల-9989468610, మధ్యాహ్నం 2.00 నుండి రాత్రి 8.00 వరకు బి.వి.ఎన్.హర్షిత- 9949916449, రాత్రి 8 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు కె.సురేష్ కుమార్-8247655141, 26 ఆదివారం ఉదయం 8.00 నుండి ఉదయం 2.00 గంటల వరకు టి.లోహిత్ సాయి శ్రీనివాస్-9492119552, మధ్యాహ్నం 2.00 గంటల నుండి రాత్రి 8.00 వరకు పి.దుర్గా ప్రసాద్- 9398055733, రాత్రి 8.00 నుండి మరనాడు ఉదయం 8.00 గంటల వరకు జీ.ఎస్.ఎస్.శ్రీధర్-9491343550, 27వ తేదీ ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 2.00 వరకు ఎ.సాయి దీపిక -7997672438, మధ్యాహ్నం 2.00 గంటల నుండి రాత్రి 8.00 వరకు ఎ.అప్పల నాయుడు- 6301109905, రాత్రి 8.00 నుండి ఉదయం 8.00 వరకు కె. సతీష్ నాయుడు-9515950989. పైన పేర్కొన్న సిబ్బంది ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తారని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదులను టెలిఫోన్ (ల్యాండ్ లైన్ నెం: 0884 2356801)/ మెయిల్ వస్త్రశింబజూస్‌సఏఅఊ.అఅ ద్వారా స్వీకరించాలని ఆదేశించారు. ఇదే కాకుండా డివిజన్ మండల స్థాయిలో కూడా తుఫాను గురించి ఉన్నతాధికారులకు/డివిజనల్/తహశీల్దార్ కార్యాలయానికి కూడా తెలియజేయవచ్చునని జిల్లా కలెక్టర్ వివరించారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి



**రావులపాలెం,మేజర్ న్యూస్ :** రావులపాలెం వచ్చి పని ముగించుకుని తన స్వగ్రామం ర్యాలీ వెళ్లేందుకు బస్సు ఎక్కుటకు బస్ స్టాండ్‌కు వెళుతుండగా గురువారం ఉదయం 10:30 గంటల సమయంలో తణుకు వైపు నుండి రావులపాలెం బస్టాండ్ వద్దకు వస్తున్న భీమవరం డిపోకు చెందిన ఎపి 39 సిఎం 1079 బస్సును డ్రైవర్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా హారన్ కొట్టకుండా తన బస్సును నడుపుచు బస్టాండ్‌కు వెళుతూ అడబాల కోటమ్మ (61)ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్రగాయాలు అవడంతో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి108 అంబులెన్స్ నందు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయింది. మృతురాలి మనవడు ఉండవల్లి దుర్గాప్రసాద్ ఇచ్చిన రిపోర్టుపై రావులపాలెం స్టేషన్ ఎస్ఐ జి.చంటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు

**- రక్తదాన శిబిరం**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా క్షత్రియ పరిషత్ అధ్యక్షులు డి.ఎస్.ఎన్.రాజు అమలాపురం క్షత్రియ కళ్యాణ మండపంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్, ముమ్మిడివరం శాసనసభ్యులు, ప్రభుత్వం విప్ దాట్ల సుబ్బరాజు కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చెక్కల గణేష్, రాష్ట్ర క్షత్రియ పరిషత్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు, బిజెపి పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, వేలాదిమంది ప్రభాస్ అభిమానులు పాల్గొన్నారు.

# 'ఎక్సైజ్ సురక్ష' యాప్‌పై అవగాహన



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం వలస పాకల సెంటర్లో మద్యం దుకాణాలను కాకినాడ రూరల్ నియోజకవర్గం కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) సందర్శించి వినియోగదారులు మద్యం కొనుగోలు చేసే ముందు నకిలీ మద్యం అరికట్టే విధంగా 'ఎక్సైజ్ సురక్ష యాప్' ఉపయోగించి మద్యం బాటిల్ మీద ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, కాకరపల్లి చలపతిరావు, గుడాల లోవరాజు, చెల్లిపోయిన సూర్యప్రకాశరావు, జంక్షన్ బాజీ, మద్దాల రామారావు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 30న గిరిజన సమాఖ్య జిల్లా మహాసభ




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గిరిజన సమాఖ్య జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ పిలుపునిచ్చారు. గిరిజన సమాఖ్య జిల్లా మహాసభ ఈనెల 30వ తేదీన మారేడుమిల్లిలో జరుపుతున్నామని, ఈ మహాసభలో అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ పొట్టిక సత్యనారాయణ విజ్ఞప్తి చేసారు. రంపచోడవరం సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం గిరిజన సమాఖ్య జిల్లా మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలు అమలు చేయకుండా గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని, జీవో 3 రద్దు వలన చదువుకున్న గిరిజనులు కూలి పనులు చేసుకుంటున్నారన్నారు. గిరిజనులంటే ప్రభుత్వాలకు అలుసుగా మారిందని, సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుందని, లంచం లేనిదే పని జరగదనే నినాదాన్ని అధికారులు పటిష్టంగా అమలు చేస్తున్నారన్నారు. మహిళా సమాఖ్య డివిజన్ నాయకురాలు గోవు దుర్గా మాట్లాడుతూ గిరిజన చట్టాలుసరిగాఅమలు చేయకపోవడంతో గిరిజన మహిళలకు ఎంతో అన్యాయం జరుగుతుందన్నారు. ద్వాక్రా సంఘాల్లో సభ్యులుగా గిరిజనులు ఉంటే ఆ సంఘాలపై పెత్తనం మాత్రం గిరిజనేతరులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలు పూర్తిస్థాయిలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్, యువజన సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గిరిజన సంఘం నాయకులు చంద్రరావు, కార్మిక సంఘం నాయకులు సుబ్బారావు, బాలు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

**- ఆరోగ్యకరమైన అలవాట్లే వ్యాధులను దూరం చేస్తాయి**

**- డాక్టర్ అడబాల మాధవి, గైనకాలజిస్ట్**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ నివారణ మరియు బాలికల సాధారణ సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు. క్యాన్సర్ అవగాహన మాసోత్సవాలలో భాగంగా యుక్తవయస్సులో బాలికలకు రొమ్ము క్యాన్సర్ నివారణ మరియు మహిళల సాధారణ సమస్యలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నాయుడు అధ్యక్షత వహించగా, గౌరవ అతిథిగా ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, ముఖ్యఅతిథిగా ఆత్మీయ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అడబాల మాధవి విచ్చేశారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఈ విధమైన అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని, ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలపై ప్రసంగించారు. ముఖ్య అతిధి డాక్టర్ మాధవి మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ రొమ్ము కణజాలంలో కణాలు అసాధారణంగా మరియు అదుపులేకుండా పెరగడం వలన ఏర్పడే కణితి (గడ్డ) రొమ్ము క్యాన్సర్. ఇది శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చు అని వివరించారు

వ్యాధి లక్షణాలను తెలియజేశారు. రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ, హార్మోన్ థెరపీ, టార్గెటెడ్ థెరపీ వంటి అంశాలతో పాటు, క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు స్త్రీ సంబంధమైన సాధారణ వ్యాధుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్., ఐడిఏ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనే వాతావరణం కల్పించాలి



**– జిల్లా మహేష్ కుమార్**

**అమలాపురం, మేజర్ న్యూస్** : విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహణకు క్రమబద్ధమైన ప్రణాళిక, సమయపాలన విద్యార్థులు పాల్గొనేలా వాతావరణం కల్పించాలని జిల్లా ఆర్ .మహేష్ కుమార్ విద్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు రెండవ దఫా కోనసీమ క్రీడోత్సవాలు నిర్వహణ ఏర్పాట్లపై విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. క్రీడా కమిటీలను వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థి ప్రతినిధులను కలిపి కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. మూడు రోజుల క్రీడాపోటీల ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. బడ్జెట్ ప్రణాళికలో క్రీడా పరికరాలు, బహుమతులు, నీటి సదుపాయం, ప్రథమ చికిత్స మొదలైన వాటికి ఖర్చు అంచనాలు రూపక ల్పన చేయాలన్నారు. తరగతి వారీగా జట్లను లేదా వ్యక్తిగత ఆటగాళ్లను నమోదు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక క్రీడలో పాల్గొనేలా అన్ని విధాలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి ఆటకు టైమ్ టేబుల్ తయారు చేసి నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ప్రిలిమినరీ రౌండ్స్, సెమీ ఫైనల్స్, ఫైనల్స్ క్రమంగా ప్లాన్ చేయాలన్నారు. విద్యార్థులు నియమాలు పాటిస్తున్నారా లేదా అన్నది తప్పనిసరిగా పర్యవేక్షాలని, ఆటల మధ్య విశ్రాంతి సమయం ఇవ్వాలన్నారు. సదుపాయాలు కల్పనతో పాటుగా భద్రతపై దృష్టి పెట్టాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ తోపాటుగా త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణ తప్పనిసరన్నారు. ముగింపు బహుమతుల ప్రధానం సమయంలో పిల్లల తల్లిదండ్రులు హాజరు కావాలన్నారు. బాలికలకు బ్యాడ్మింటన్ డబుల్, బాస్కెట్బాల్ (జిల్లా స్థాయి), చదరంగం, కబాడీ, కోకో, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్ నందు బాలురకు 100, 200, 800 మీటర్ల రన్, లాంగ్ జంపు నిర్వహించాలని, బాలికలకు 100, 200, 400 మీటర్ల రన్ను లాంగ్ జంప్ షాట్ పుట్, హై జంపు నిర్వహించాలన్నారు. ఈ క్రీడా పోటీలు శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి , డీఈవో సలీం భాష, సమగ్ర శిక్ష ఏపీసి జి.మమ్మీ, స్కూల్ గేమ్స్ కార్యదర్శులు కే.ఈశ్వరరావు, ఏఎస్ఎస్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను కూల్చరా?



**– ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోతే ఎవరికి చెప్పుకోవాలి**

**– ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను**

**చింతూరు మేజర్ న్యూస్** : చింతూరు గ్రామపంచాయతీ పరిధిలో ఎర్రంపేట గ్రామం నందు అక్రమంగా బహులంతస్తు బిల్డింగు కడుతున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చింతూరు ఐటిడిఏ నందు 13/10/2025 నాడు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమ కట్టడం నిర్మాణం కొనసాగుతూనే ఉన్నాయని, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మండిపడ్డారు. ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా నాన్ ట్రైబల్స్ అక్రమాలు కడుతున్నారని ఒకపక్క బహిరంగ ప్రకటనలు చేస్తూనే మరోపక్క లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే ఏమనుకోవాలని ఆయన అనుమానాన్ని వ్యక్తం పరిచారు. ఒకపక్క అక్రమ కట్టడాలు తొలగించాలంటూ ఆదేశాలు ఉన్నప్పటికీ మరోపక్క భూ అక్రమాలు అక్రమ కట్టడాలు పెరిగిపోతున్న పంచాయతీ రెవెన్యూ అధికారులు తెలిసి కూడా చూసి చూడనట్టు ఉంటున్నారంటే సంబంధిత అధికారులకు ముడుపులు ఏ స్థాయిలో అందాయో అర్థం అవుతుందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఎర్రంపేటలోని పాత పోస్ట్ ఆఫీస్ ముందు లైన్లో అక్రమంగా నిర్వహిస్తున్న బహుళ అంత బిల్డింగ్ని తక్షణమే కూల్చివేయకపోతే సంబంధిత అధికారులపై మరియు నిర్మిస్తున్న నాన్ ట్రైబల్స్పై 1/70 చట్టంలోని సవరించిన అంశం 1978 వచ్చిన సెక్షన్ 3(5) ప్రకారం క్రిమినల్ కేసులు వెయ్యాలని హైకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

# హెూటల్స్పై దుష్ప్రచారాన్ని ఖండించిన చాంబర్ ఆఫ్ కామర్స్



అమలాపురం, మేజర్ న్యూస్ : పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం వరప్రసాద్ ఆద్వర్యంలో అమలాపురం కోకస్ లాడ్జిలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం వర ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల ఒక యువకుడు బిర్యానీ తిని మృతి చెందాడని ఒక అవాస్తవమైన వార్త సోషల్ మీడియాలోని వైరల్ అయిందని, బిర్యానీలో వచ్చింది మండ్రకప్ప, తేలు, వంటివి కాదని వీడియో కూడా నిజమైనది అని ఎవరు ధ్రువీకరించలేదని, అవాస్తవం అని ఆయన అన్నారు. అతను బిర్యానీ తిని మృతి చెందలేదని, బ్లెడ్ క్లాట్ అవడం వలన హార్ట్ స్ట్రోక్తో మృతి చెందడం జరిగిందని మృతుడి తండ్రి, బంధువులు కూడా తెలిపారని, అలాగే వైద్యులు కూడా గత మూడు నెలలుగా అతని ప్రైవేట్ హాస్పటల్లో వైద్యం చేయించుకుంటున్నాడని, అతను అనారోగ్య సమస్యలతో హార్ట్ స్ట్రోక్తో మృతి చెందాడని ధ్రువీకరించారు అన్నారు, సోషల్ మీడియాలో ఏదైనా వార్త వస్తే అది నిజమా, కాదా అని నిర్ధారించుకుని షేర్ చేయాలని అన్నారు. ఈ ఘటనపై ఫుడ్ సేఫ్టీ అధికారులకు కూడా ఎటువంటి కంప్లైంట్లు రాలేదని దృవీకరించారు, ఈ ఘటనపై హెూటల్ ప్రతినిధులు మాట్లాడుతూ అవాస్తవాలు షేర్ చేయడం వలన హెూటల్ వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి తండ్రి గంగాధర్ తన కుమారుడు అనారోగ్యం కారణం వల్లనే చనిపోయాడని, తల్లిదండ్రులు చెప్తుంది నికరమని, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దని, తన కుమారుని మృతిని వ్యక్తిగత కారణాలతో ప్రచారం చేయవద్దని, ఇలాంటి వార్తలని వైరల్ చేయటం సరికాదన్నారు. దీనిని ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున వ్యాపారస్తులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు కొమ్మూరి వెంకటాచలప్రసాద్, చాంబర్ సలహాదారులు నల్లా పవన్ కుమార్, హెూటల్స్ అసోసియేషన్ సెక్రటరీ కోకా రాంబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణు మూర్తి (విష్ణు శ్రీ రెస్టారెంట్), గారపాటి వంశీ (జీకే రెస్టారెంట్), బాలూ (గణపతి రెస్టారెంట్), సురేష్ నాయుడు (హ్యాపీ రెస్టారెంట్), డి.నాయుడు (గ్రీన్ పార్క్), చిక్కం గణేష్ (బొండం బాబాయ్ హెూటల్), హరిబాబు (తారా రెస్టారెంట్) మరియు వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

# బిఎస్పి ఆధ్వర్యంలో

# వైద్య పోరాట ధర్నా




**అమలాపురం, మేజర్ న్యూస్** : బహుజన సమాజ్ పార్టీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు భూషి జాన్ మోషే అధ్యక్షతన అమలాపురం కలెక్టర్ ఆఫీస్ వద్ద గురువారం వైద్య పోరాట ధర్నా నిర్వహించబడినది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గెడ్డం సంపద రావు, కొల్లాబత్తుల సత్యం మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి జగన్ 50 శాతం వైద్య సీట్లను ప్రైవేటు సంస్థలకు అమ్ముకుంటే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం మొత్తం 100 శాతం ప్రైవేట్ సంస్థలకు అమ్ముకోవడం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను డాక్టర్లు కానివ్వకుండా చేయడమేనని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న నిరుద్యోగులను విద్యార్థులను ప్రజలను అందర్నీ మోసం చేస్తూనే ఉన్నాయని, బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే అన్ని సమాజక వర్గాలకు అన్ని విషయాలలో మేలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పట్నాల విజయకుమార్, కాకినాడ జిల్లా అధ్యక్షులు మాత సుబ్రహ్మణ్యం, అంబేద్కర్ జిల్లా ఇన్చార్జి కుసుమ వెంకటేశ్వరరావు, వాకపల్లి భీమారావు, ఉపాధ్యక్షులు జిత్తుక సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అయినపర్తి ప్రియదర్శిని, ఊడిమూడి ఎంపీటీసీ కార్యదర్శి కోణాల ప్రకాష్, కోశాధికారి కాంద్రేగుల గంగరాజు, అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్‌బాబు, అధ్యక్షులు పెయ్యాల ప్రతాప్, గన్నవరం అధ్యక్షులు తాడి రాంబాబు, రాజోలు అధ్యక్షులు నల్లి ప్రసాదరావు, ముమ్మిడివరం అధ్యక్షులు బడుగు భీమేష్, కొత్తపేట అధ్యక్షులు గుర్రపు కొత్తియ్యా, అన్ని నియోజకవర్గాల ఇన్చార్జులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

**– అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : ఎంతో సదుద్దేశంతో జగన్మోహన్ రెడ్డి హయాంలో ఏర్పాటుచేసిన వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం ఎంతవరకు సబబని అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.

గురువారం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా 28వ తారీఖున జరగనున్న నియోజకవర్గ ర్యాలీ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను ప్రారంభించారు.

పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ పాల్గొని కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభించి సంతకాల సేకరణ చేశారు. సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుండడంతో అందరికీ విరక్తి చెందిందన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

ఈ కార్యక్రమంలో కనుమూరి శ్రీనివాసరాజు, కప్పల శ్రీధర్, కుండ అన్నపూర్ణ, బోనం సాయిబాబా, పాల నాగేశ్వరరావు, గొల్లపల్లి డేవిడ్, మార్గాని గంగాధర్, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్‌టిబిఐఎఫ్, గోవిన్ హెూల్డింగ్స్, జెఎన్టీయుకె ల మధ్య ఎంవోయూ





**కాకినాడ, మేజర్ న్యూస్** : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, కాకినాడ (జేఎన్టీయూకే), విశాఖపట్నంలోని ాూ× టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ ఫౌండేషన్ (ాుదీ×ఖీ) మరియు గోవిన్ హెూల్డింగ్స్, సింగపూర్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం 2025 అక్టోబర్ 23న కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా మూడు సంస్థలు ఇన్నోవేషన్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రంగాల్లో పరస్పర సహకారం అందించనున్నాయి.ాూ× టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ ఫౌండేషన్ (ాుదీ×ఖీ) అనేది ఆంధ్రప్రదేశ్‌లో నమోదైన లాభాపేక్షలేని సంస్థ. ఇది స్టార్టప్ ఇన్నోవేషన్, ఇన్క్యుబేషన్, బయోమెడికల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్స్ రంగాల్లో సేవలందిస్తోంది. గోవిన్ హెూల్డింగ్స్ అనేది సింగపూర్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన నాలెడ్జ్–బేస్డ్ సంస్థ, ఇది ఫార్మాస్యూటికల్స్, హెల్త్‌కేర్, ఎడ్‌టెక్ మరియు స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ రంగాల్లో నైపుణ్యం కలిగి ఉంది.ఈ అవగాహన ఒప్పందం ద్వారా ాుదీ×ఖీ, గోవిన్ హెూల్డింగ్స్ మరియు జేఎన్టీయూకే సంస్థలు ఆవిష్కరణాత్మక పరిశోధన, స్టార్టప్ ఎకోసిస్టం అభివృద్ధి, అంతర్జాతీయ మార్కెట్ ప్రవేశానికి వేదికలు సృష్టించడం మరియు గ్లోబల్ సహకార అవకాశాలను అన్వేషించడం వంటి రంగాల్లో పరస్పర సహకారం అందించనున్నాయి.ఈ కార్యక్రమంలో జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. శ్రీనివాసరావు, యూనివర్సిటీ డైరెక్టర్లు , యూసీఈకే ప్రొఫెసర్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఆర్ఐఐసీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ. గోపాలకృష్ణ సమన్వయపరిచారు. 'గోవిన్ హెూల్డింగ్స్ సింగపూర్' అధిపతి ఆనంద్ గోవిందలూరి మరియు ఏపీ డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ నెట్‌వర్క్ చైర్మన్ శ్రీధర్ కోసరాజు ఈ సందర్భంగా జేఎన్టీయూకేకు విచ్చేశారు. వారు జేఎన్టీయూకేలో 'స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్' స్థాపనపై చర్చించారు.

మధ్యాహ్నం 3.30 గంటలకు జేఎన్టీయూకే అలుమ్ని ఆడిటోరియంలో ఆనంద్ గోవిందలూరి "సమాజానికి నైతిక స్టార్టప్‌ల ప్రభావం (×ఎజుూఖషే శీట జ్ష్ట్రఱఎఝశ్రీ క్ష్ఖతీబజూం టశీతీ ాశీఎఱవ్ఎ)" అనే అంశంపై విలువైన ఉపన్యాసం అందించారు. ఈ సందర్భంగా ఆయన నైతిక విలువలను ఆధారంగా చేసుకున్న వ్యాపార నమూనాలు, సమాజ అభివృద్ధిలో స్టార్టప్‌ల పాత్ర, మరియు యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనల ప్రాధాన్యత గురించి ప్రేరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

## జడ్డంగిలో పంచాయతీ అభివృద్ధిపై గ్రామసభ





**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మండలంలోని జడ్డంగి గ్రామంలో జడ్డంగి గ్రామపంచాయతీ అభివృద్ధి పై పంచాయతీ కార్యదర్శి నాగేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. దీనిలో భాగంగా రాబోవు స ం వ త్ స ర ం లో గ్రామపంచాయతీ నుండి చేపట్టబోవు పనులు వివరాలు సేకరణ జరిగినది. అలానే జడ్డంగి గ్రామపంచాయతీలో పిఓ స్మరన్ రాజ్ ఆదేశాల మేరకు పాఠశాలలు, వసతి గృహాలు నందు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా యాంటీ లార్వా స్ప్రేయింగ్ అండ్ బ్లీచింగ్ తదితర పనులు నిర్వహించడం జరిగినది.

## రైతులు ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించుకోండి -ఎడిఎ



**జగ్గంపేట, మేజర్ న్యూస్** : ధాన్యంలో తేమ శాతాన్ని రైతు సేవా కేంద్రాలు వద్ద పరిశీలించడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ కోరారు. గురువారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత వర్షాలకు ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉంటుందని, తేమ అధికంగా ఉంటే రైస్ మిల్లర్లు తక్కువ ధర చెల్లిస్తామన్నారు. ప్రభుత్వ మద్దతు ధర పొందేందుకు 17 శాతం కంటే తక్కువ ఉండాలన్నారు.

ఆ విధంగా ఉండే క్వింటాకు రూ. 2,379, 75 కిలోల బస్తా కు రూ. 1,790 చెల్లిస్తారని తెలిపారు. ప్రస్తుతం వరి పొలాల్లో సుమారు 25 శాతం వరకు తేమ ఉంటుందని, అలా అమ్ముకుంటే రైతులకు గిట్టుబాటు ధర దక్కదని రైతులు అవగాహన పరుచుకోవాలన్నారు. గండేపల్లి మండలం మల్లేపల్లి, గండేపల్లి రైతు సేవ కేంద్రాలలో తేమ పరీక్షలు చేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



పిఠాపురం, మేజర్ న్యూస్ : మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్ మరియు రాష్ట్ర విద్యార్థి విభాగ అధ్యక్షులు పానుగంటి చైతన్య ఆదేశాలతో కాకినాడ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు పూసలఅనిల్ ఆధ్వర్యంలో పిఠాపురంలో గల వివిధ కాలేజీల దగ్గర కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కట్టిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పేద విద్యార్థుల ఆశలకు ప్రతిరూపాలని, ప్రభుత్వ విద్య, వైద్యం అందరికీ చేరాలన్న ఆయన దృఢ సంకల్పంత పాలన సాగిందన్నారు. కానీ ఇప్పుడు చంద్రబాబు ఆ ఆశలపై ప్రైవేటీకరణ అనే తుపాకీ గురిపెడుతున్నారని, పేద విద్యార్థుల కలలన్నీ వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతాయని, ప్రజాభిప్రాయం కోరుతూ సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తు మార్చే శక్తి మన వైస్సార్సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జోనల్ ఇన్చార్జ్ రమేష్ జిల్లెల్ల, విద్యార్థి విభాగ నాయకులు గన్నవరపు రాజేష్, స్టేట్ జనరల్ సెక్రెటరీలు ముమ్మిడి శ్రీనివాస్, ఉయ్యూరి నాని, పిఠాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు నల్లమిల్లి పవన్ కుమార్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పాలిక అజయ్ రాజా, గొల్లప్రోలు మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు ఏడిద నరేష్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గండేపల్లి రామారావు, పిఠాపురం పట్టణ అధ్యక్షులు రావుల మాధవరావు, కొత్తపల్లి మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్, సోమరౌతు లలిత, బత్తిన సాయి ఉలవల భూషణం, మొహిద్దిన్, ఆలీ, బత్తిన రాజశేఖర్ తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా అయ్యప్ప స్వామి పడి పూజ

**గండేపల్లి, మేజర్ న్యూస్** : గండేపల్లి మండలం మల్లేపల్లిలో బుధవారం అయ్యప్ప స్వామిపడి పూజను కన్నుల పండువగా నిర్వహించారు.మల్లేపల్లి గ్రామానికి చెందిన రాపర్తి సత్యనారాయణ (అన్నవరం) అయ్యప్ప స్వామి దీక్ష 18 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజ ను వారి స్వగృహం నందు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ పడిపూజకు రాజమండ్రి కి చెందిన గురు స్వామి ఆమంచి ఆంజనేయలు ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు.అయ్యప్ప స్వామి 18 మెట్లను అలంకరించి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, కలశం, అమ్మవారి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడంతో బుధవారం అయ్యప్ప నామస్మరణంతో ఆ ప్రాంతమంతా మారుమోగింది.

## మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శిరీష భాస్కర్ శంకుస్థాపన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** మండలంలోని చికిలింత పంచాయితీలో జరుగుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ శుక్రవారం రానున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. ఉదయం 11.00గంటలకు కరుదేవుపాలెం నుండి లోతావారివీధి గ్రామం వరకు నూతనంగా మంజూరు అయిన 1.75 కిలోమీటర్లు బీటీ రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 12.00 గంటలకు కొండ లింగంపర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వార్డు సభ్యులు దబ్బా సునీత రాజమోహన్ దంపతుల కుమారుడు చిరంజీవి గుణ మహేష్ వివాహవేడుకకార్యక్రమంలో పాల్గొంటారని పెద్దిరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ నాయకులు,బూత్ ఇన్చార్జులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వేదపాఠశాల భూమి డాక్యుమెంట్లు అప్పగింత

**– పాల్గొన్న ఎమ్మెల్యే రాజప్ప, ఆర్డీఓ శ్రీరమణి**





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వేదపాఠశాల నిర్మాణం కోసం భూమిని అధికారికంగా కేటాయించిన దానిలో భాగంగా కేటాయించిన భూమిని అధికారులు పరిశీలించిన తరువాత సంబంధిత డాక్యుమెంట్లను కంచి కామకోటి పీఠం తరపున వచ్చిన (జగద్గురు శ్రీ శంకరాచార్య స్వామిగల్ శ్రీమఠం) ప్రతినిధులకు గురువారం పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, ఆర్డీఓ కె.శ్రీరమణి చేతుల మీదుగా చేతుల మీదుగా విజన్ 2047 కార్యాలయంలో (సి.వి.ఎ.పి.) అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ వేద విద్య ప్రసారం ద్వారా మన పౌరాణిక సాంప్రదాయాలు, సంస్కృతి ద్వారా భవిష్యత్‌తరాలకుమార్గదర్శనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, లలిత ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ మట్టే శ్రీనివాస్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహన తనిఖీలు



**చింతూరు, మేజర్‌న్యూస్** : శుక్రవారం మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఎడిషనల్ ఎస్పీ (ఆపరేషన్) జగదీష్ హడహళ్లి, సీఐ గోపాలకృష్ణ ఆదేశాలమేరకుచింతూరుపోలీసులు అప్రమత్తమయ్యారు. చింతూరు మీదుగా వెళ్లే ప్రతి ఆర్టీసీ బస్సులను, మ్యాజిక్కులను, ద్విచక్ర వాహనదారులను, వివిధ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తున్నారు. చింతూరు ఎస్సై పి.రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట తనిఖీలు చేపట్టారు. అలాగే చింతూరు మీదుగా భద్రాచలం వెళ్లే ప్రతి వాహనాన్ని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ముందు జాగ్రత్త చర్యగా కూనవరం మీదుగా వాహనాలను మళ్లిస్తున్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి యంత్రాలను సురక్షిత ప్రాంతాలలో భద్రపరచుకోవాల్సిందిగా ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక వర్షాలతో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**-వ్యవసాయ శాఖ అధికారిణి లక్ష్మి**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** అధిక వర్షాలతో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని గండేపల్లి మండల వ్యవసాయ అధికారిణి లక్ష్మి రైతులను కోరారు. ఈ సందర్భంగా ఆమె విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు భారీ వర్షం కారణంగా రైతు తగు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ముఖ్యంగా వరి పంట కోయకుండా నిలిపివేయాలన్నారు. అలాగే కోసిన వరి ధాన్యమును తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా రైతులు తేమ శాతాన్ని బట్టి మిల్లులకు ధాన్యం అమ్ముకోవాలి.

ప్రస్తుత ఉన్న వర్షాలలో వరి కోత లు చేసినప్పుడు ధాన్యం తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల రైస్ మిల్లుల్లో తక్కువ ధర కి ధాన్యం అమ్ముకోవాల్సి వస్తుంది. ఈ పరిస్థితుల్లో రైతులకు ఆరబెట్టడం కష్టమవుతోంది , అందుకే వారిని చైతన్య పరచడం జరుగుతోంది. తేమ శాతాన్ని సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రానికి ధాన్యం తీసుకెళితే ధాన్యం యొక్క తేమ శాతాన్ని బట్టి ధర మద్దతు ధరతో పోల్చి నిర్దేశించి తెలియజేస్తారు. సౌకర్యాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరుతున్నాము. మద్దతు ధర క్వింటాలకు రూ 2379/- ఉంది 75 కిలోల బస్తా రూ 1790/- వస్తుంది. కొనుగోలు కేంద్రంలో 17% తేమ ఉంటే ఈ ధర నిర్ణయించి చెల్లిస్తారు. కానీ ప్రస్తుతం సుమారు 25 % దాకా పొలంలోని ధాన్యంలో తేమ ఉంటోంది. అదే విధంగా ఈ అదనంగా ఉన్న ఎనిమిది శాతం తేమకి 75 కిలోల బస్తా కి ఆరు కిలోలు తరుగు వర్తిస్తుంది. అంటే మద్దతుధర ఆధారంగా 145/- రూపాయలు వర్తిస్తుంది. ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారి బస్తాలు ఇచ్చి రైతుకి పట్టుబడి కూలి కూడా ఇస్తారు. అలాగే బస్తాలు పట్టుబడి కి ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అయితే రూ 45/- ఇస్తారు. కావున ఈ రెండు కలిపి సుమారుగా 75 కిలోలు బస్తాకి రూ 190/- రూపాయలు రైతుకి తగ్గించి రైస్ మిల్లు కొనుగోలు చేస్తే రైతుకి ఎటువంటి నష్టం ఉండదు కాబట్టి రూ 1790 - రూ 190= రూ 1600/- రూపాయలు చెల్లిస్తే రైతుకి, రైస్ మిల్లు వారికి కూడా ఎవరికీ నష్టం ఉండదు. ఈరోజు మల్లేపల్లి గండేపల్లి రైతు సేవ కేంద్రాలలో తేమ పరీక్షలు చేసారని వ్యవసాయ అధికారులు తెలియజేసారు. రైతులు తేమ శాతం తెలుసుకొని అమ్ముకోవాలని సూచించారు.

# పర్యాటక ప్రాంతాల్లో పారిశుధ్యం చేపట్టాలి



**- ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాల్లో పారిశుధ్య పనులు నిర్వహించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరం మండలం ఐ.పోలవరం వద్ద పర్యాటక ప్రాంతాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ కార్తీక మాసంలో మైదాన ప్రాంతాల నుండి పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు కాలువల్లో స్నానాలకు దిగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా పర్యాటకులు ఎక్కడబడితే అక్కడ చెత్తా చెదారం వేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక ప్రదేశాలకు వచ్చే పర్యాటకులు ముఖ్యంగా యువతీ యువకులు జాగ్రత్తలు తీసుకుని, తిరిగి వారి స్వగ్రామాలకు క్షేమంగా వెళ్లే విధంగా సాధ్యమైనంతవరకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వెంట ఏపీఎం జి.కిషోర్ తదితరులు ఉన్నారు.

# 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**-విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ శశి కుమార్**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఈ ఏడాది పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని పాడేరువిద్యా శాఖ అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల విద్యా వనరుల కేంద్రం, గిరిజన సంక్షేమ బాలు ఉన్నత పాఠశాల, రాజవొమ్మంగి,బొర్నగూడెం పాఠశాలలను ఆయన సందర్శించారు. ఉన్నత పాఠశాలల్లో గత సంవత్సరంలో ఫలితాలు ను బట్టి ఈ సంవత్సరం మరింత మంచి ఫలితాలు తేవాలని బీ మరియు సి గ్రేడ్ పిల్లలకి భోజనం అందించి 100% ఫలితాలు సాధించాలని, అలానే నవంబర్ నెల చివరకు సిలబస్ కంప్లీట్ చేయాలని హెచ్ఎంలను ఆదేశించారు. అలాగే ఉన్నత పాఠశాలల్లోనూ, మరియు స్త్రీ శక్తి కార్యాలయంలోనూ, మండల పరిషత్ కార్యాలయంలోనూ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని అక్టోబర్ 31 వరకు అడ్మిషన్లు జరుగుతాయని ఏ ఐ కోఆర్డినేటర్లు మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, దీనిపై దృష్టి పెట్టి బడి బయటపిల్లలను, డ్రాపౌట్స్ స్టూడెంట్స్ ను పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులను గుర్తించాలన్నారు. ఏపీ ఓపెన్ స్కూల్ కరపత్రాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరిశ్వర్ రావు, మండల విద్యాశాఖ అధికారి సూరయ్య రెడ్డి, ఏపీఎంసూరిబాబు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్పి లు పాల్గొన్నారు.

# వికాస ఆధ్వర్యంలో అక్టోబర్ 25న జాబ్ మేళా-కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** "వికాస" ఆధ్వర్యంలో ఈ నెల 25వతేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం కలెక్టరేట్ పరిసరాల్లోని వికాస కార్యాలయం (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ జాబ్ మేళాలో ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. ఎంపికైన వారికి నెలకు రూ.10,000/- నుండి రూ.30,000/- వరకు వేతనం, అదనంగా ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సదుపాయాలు ఆయా సంస్థల నియమావళి ప్రకారం అందజేయబడతాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లతో పాటు జెరాక్స్ కాపీలు తీసుకొని తప్పనిసరిగా హాజరుకావాలని వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చారావు సూచించారు. మరిన్నివివరాలకోసం7660823903 లేదా www.vikasajobs.com వెబ్‌సైట్‌లో సంప్రదించ వచ్చని తెలిపారు.

## రైతులు ఈనెల 25 లోగా పంట నమోదు చేయించుకోవాలి

**-వ్యవసాయ అధికారి చక్రధర్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు అందరూ ఈనెల 25 లోగా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి చక్రధర్ తెలిపారు. పంట నమోదు కార్యక్రమం తప్పనిసరి అని రైతులు ధాన్యం విక్రయించాలన్న, బ్యాంకు లోన్లు, వ్యవసాయ సంబంధిత లోన్లు, ఇన్పుట్ సబ్సిడీ పొందాలన్నా పంట నమోదు కార్యక్రమం తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈనెల 30 లోగా మార్పులు చేర్పులు చేయించుకోవాలని మీ యొక్క పంట నమోదు కార్యక్రమం చెంది సచివాలయంలో వ్యవసాయ అసిస్టెంట్, హార్టికల్చర్ అసిస్టెంట్లు వద్ద డేటా ఉంటుందన్నారు. 31న తుది జాబితా సచివాలయాల్లో రైతు సేవ కేంద్రాల్లో పెట్టడం జరుగుతుందన్నారు. వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు పంట నమోదు చేయడం జరుగుతుందని పంటవేయకపోతే నో క్రాప్ ఆప్షన్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో 6,812 ఎకరాల్లో వరి సాగు చేయగా 6,850 ఎకరాల్లో పంట నమోదు చేయడం జరిగిందన్నారు. పత్తి700 ఎకరాలు, మొక్కజొన్న 11, మినుములు 85 ఎకరాలకు 65 ఎకరాలు పంట నమోదు చేయడం జరిగింది అన్నారు. మండలంలో 22 వేల 108 సర్వే నెంబర్లు ఉండగా 11260 సర్వే నెంబర్లు పంట నమోదు చేయడం జరిగిందని ఏవో చక్రధర్ తెలిపారు.

# ఆదిత్య యూనివర్సిటీలో రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** ఆదిత్య యూనివర్సిటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మషీన్ లెర్నింగ్ (ఏఐ & ఎమ్ఎల్) విభాగం ఆధ్వర్యంలో "ప్రాంప్ట్ టు ప్రొడక్ట్ ఇంజినీరింగ్ - రియల్ వరల్డ్ ఏఐ విత్ ఎల్ఎల్ఎమ్స్" అనే రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి డా. కరుణాకర్ పొతుగంటి, హెడ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ అండ్ కరికులం డిజైన్, బ్రైట్ఎక్స్ఎల్ టెక్ఎడ్, హైదరాబాద్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి వైస్ చాన్సలర్ డా.ఎం.బి.శ్రీనివాస్,ప్రో వైస్ చాన్సలర్ (ఇంజినీరింగ్ అండ్ సైన్స్) డా. ఏ.రమేష్, అసోసియేట్ డీన్ శ్రీ ఎం.వి. రాజేష్, అసోసియేట్ డీన్ డా.వనతి, మరియు ఏఐ & ఎమ్ఎల్ విభాగాధిపతి డా. ఎం. వెంకటేష్ హాజరయ్యారు. ఈ రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో, ఫ్యాకల్టీ సభ్యులకు లార్జ్ లాంగ్వేజ్‌మోడల్స్(ఎల్ఎల్ఎమ్స్)ఆధారంగాఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వాస్తవ ప్రాజెక్టుల్లో ఎలా వినియోగించుకోవచ్చో వివరిస్తారు.

# రికార్డులు సక్రమంగా లేని 8 వాహనాలుకు 86 వేలు జరిమానా

**- ఆర్టీవో రాజేష్ కుమార్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** రికార్డులు సక్రమంగా లేని ఎనిమిది వాహనాలకు రూ 86000 జరిమానా విధించినట్లు రంపచోడవరం ఆర్టీవో రాజేష్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని జడ్డంగి, రాజవొమ్మంగి గ్రామాలలో ఆయన వాహన తనిఖీలు చేపట్టారు. ఐచర్ , బొలెరో, ట్రాక్టర్, ఒక కారు, రెండు మోటార్ సైకిల్, రెండు గూడ్స్ వెహికల్స్ ఉన్నాయన్నారు. వీటిలో టాక్స్ లేనివే ఎక్కువగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు వాహన రికార్డులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అలానే హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన కోరారు.

# మెడికల్ హత్యలకు కేరాఫ్‌గా ఏరియా ఆసుపత్రి






**– ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను**

**– బాలింత మృతిపై గిరిజనులు ఆందోళన**

**రంపచోడవరం, మేజర్ న్యూస్** : గిరిజన మహిళ కోటం బాపనమ్మ మృతికి కారకులైన వైద్యులు, వైద్యాధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను హెచ్చరించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యం వలన మృతి చెందిన గిరిజన మహిళ కోటం బాపనమ్మ కుటుంబాన్ని ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ మెడికల్ హత్యలకు కేరాఫ్‌గా రంపచోడవరం ఏరియా ఆసుపత్రి మారిందని, ఈ డాక్టర్ల కంటే పూర్వం ఎటువంటి చదువు లేకుండా పురుడు పోసిన మంత్రసానులే ఉత్తమం అనిపిస్తుందన్నారు. మారుమూల ప్రాంతంలో డెలివరీ సమయంలో మరణిస్తే సొంత ప్రయోగాలు చేసి మరణించారని సాకులు చూపిస్తారని, ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరికి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకుంటే ఆర్ఎంపిలకు ఏమి తెలుసు వారి దగ్గరకి వెళ్ళడం వల్లనే మృతి చెందారని సాకులు చూపిస్తారన్నారు. ఏ చదువులు లేకపోయినా అనుభవంతో పూర్వం నుండి ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో మంత్రసానులు పురుడు పోస్తున్నారనీ, మరి పెద్ద చదువులు చదివిన డాక్టర్లు సరైన ప్రసవాలు చేయలేకపోతున్నారని, మాతా శిశు మరణాలకు కారణమవుతున్నారని పేర్కొన్నారు. మాతా శిశు మరణాలు సంభవించకుండా ఉండటం కోసం ప్రత్యేక బర్త్ వెయిటింగ్ గదులు ఏర్పాటుచేసి, ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా గర్భవతులను బలవంతంగా బర్త్ వెయిటింగ్ హాల్స్‌కు తరలిస్తూ సరైన పోషకాహారం లేకుండా గర్భవతులను, బాలింతలను ఇబ్బంది పెట్టడమే కాకుండా, డెలివరీ సమయాన్ని సరిగా గుర్తించకుండా, గర్భిణీ పరిస్థితి తెలుసుకోవడం చేతకాకపోవడం, సకాలంలో స్పందించి డెలివరీ చేయకపోవడం, పేషంట్లు, గర్భవతులకు సరిగ్గా వైద్యం అందించకుండా నిర్లక్ష్యం వహించి పరిస్థితి విషమించిన తర్వాత మేమేం చేయలేమంటూ చేతులెత్తేసి సంతకాలు చేయించుకుని, రాజమండ్రి, కాకినాడ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

మృతురాలు కోటం బాపనమ్మ భర్త కోటం రాజన్న దొర తెలియజేసిన వివరాల ప్రకారం తన భార్యను ఈ నెల 8వ తేదీన ఆసుపత్రిలో జాయిన్ చేయడం జరిగిందని తెలిపారు. అక్కడినుండి ఫ్రీ మెటర్నరీ బర్త్ రూమ్స్‌లో షిఫ్ట్ చేసి పది రోజులు అక్కడే ఉంచడం జరిగిందన్నారు. అక్కడ సరైన పోషకాహారం అందించలేదని, సరైన పర్యవేక్షణ లేదని ఆయన తెలియజేశారు. 19వ తేదీ ఆదివారం ఉదయం సమయంలో ప్రసవ నొప్పులు వస్తున్నట్టు అనిపించడంతో బర్త్ వెయిటింగ్ హాల్ నుండి హాస్పిటల్ లోకి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అనంతరం బాపనమ్మ వద్ద పేరెంట్స్ ఎవరిని ఉంచలేదని, సుమారు సాయంత్రం ఐదు గంటల వరకు బాపనమ్మకు సరైన డెలివరీ చేయకుండా చిత్రహింసలకు గురిచేసారని, అడిగినప్పుడల్లా అరగంటలో ప్రసవం జరుగుతుందని, బేబీ వస్తుందని, పావుగంటలో బయటకు వస్తుందని సాకులు చెబుతూ కాలయాపన చేసారే తప్ప అసలు విషయం చెప్పలేదన్నారు. చివరికి ఆదివారం సాయంత్రం ఐదు గంటల తర్వాత ఆపరేషన్ చేయాలన్నారని, 5:44 గంటల సమయంలో ఆపరేషన్ పూర్తయిందని, తర్వాత పుట్టిన బిడ్డని కుటుంబీకులకు చూపించలేదని, ఏం చెప్పకుండానే బిడ్డను కాకినాడ తీసుకువెళ్లాలని అని చెప్పి డాక్టర్లు చెప్పడంతో ఎటువంటి సౌకర్యాలు లేని అంబులెన్సులో ఆక్సిజన్ పైప్స్, వెంటిలేటర్స్ సరిగా లేకుండా పంపించడం జరిగిందన్నారు. ఆ సమయంలో అంబులెన్స్‌లో ఉన్న నర్సు గమనించి ఇలా అయితే ప్రమాదం ఉంటుందని, కాకినాడ ఆసుపత్రికి ఫోన్ చేసి వెంటిలెటర్స్ ఉన్న అంబులెన్స్ వెహికల్ కావాలని అడగడంతో తక్షణమే కాకినాడ ఆసుపత్రి సిబ్బంది స్పందించి ఎదురుగా అంబులెన్స్‌ను పంపించడం జరిగిందన్నారు. పెద్దాపురంలో అంబులెన్స్ ఎదురుగా రావడం జరిగిందని, బిడ్డను అందులోకి షిఫ్ట్ చేసి కాకినాడ ఆసుపత్రికి తీసుకెళ్లి జాయిన్ చేయడం జరిగిందని తెలియజేశారు. అయితే బిడ్డను రిఫర్ చేసిన కొన్ని క్షణాల్లోనే తల్లి గురించి ఏం చెప్పకుండా సడన్‌గా 10 గంటల సమయంలో రాజమండ్రి తీసుకెళ్లాలని చెప్పారని, అప్పుడు అంబులెన్స్ మాట్లాడి రాజమండ్రి రాత్రి 12:30 సమయంలో తీసుకెళ్లడం అయిందని, ఆ సమయంలో రాజమండ్రి గవర్నమెంట్ హాస్పటల్ డాక్టర్లు చూసి, పరిస్థితి విషమంగా ఉందని అసలు రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో ఏ ట్రీట్మెంట్ ఇచ్చారో కేసు సీటు ఇవ్వలేదన్నారు. వారు ఎటువంటి వైద్యం చేశారో తమకు తెలియకుండా ఎలా వైద్యం చేయగలమని చెప్పినట్టు మృతురాలి భర్త రాజన్న దొర తెలిపారు. అంతేకాకుండా రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో బాపనమ్మది ఏ బ్లడ్ గ్రూప్ తెలియజేయలేదని, దీని వలన రాజమండ్రి ఆస్పత్రిలో వైద్యం చేయడం ఇబ్బందిగా మారిందని, అయితే రాజమండ్రి ఆసుపత్రి సిబ్బంది తక్షణమే స్పందించి బ్లడ్ గ్రూప్ తెలుసుకొని, రెండు ప్యాకెట్లు రక్తాన్ని ఎక్కించడంతో రెండు గ్రాములు ఉన్న బ్లడ్ నాలుగు గ్రాములకు చేరుకుందన్నారు. అయితే పేరెంట్స్‌కు తెలియకుండానే రెండు ఆపరేషన్లు చేశారని, ఆ విషయాన్ని పేరెంట్స్‌కు తెలియజేయకుండా దాచి పెట్టారని, రాజమండ్రి ఆస్పత్రిలో వైద్యులు చెప్తే తెలిసిందని, రిఫర్ చేసిన కేసు సీటు లేదని ఆయన తెలిపారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రి డాక్టర్లు చేసిన తప్పిదాలు, నిర్లక్ష్యం కారణంగా రాజమండ్రి ఆస్పత్రికి తీసుకెళ్లినప్పటికీ తన భార్యను కాపాడుకోలేకపోయానని మృతురాలి భర్త రాజన్న దొర వాపోయారు. దీనికి కారకులైన ఏరియా ఆసుపత్రి డాక్టర్లపై వైద్య అధికారులపై క్రిమినల్ కేసులు పెడితే తమ కుటుంబానికి జరిగిన అన్యాయం మరొకరికి జరగకుండా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఆదివాసి సంక్షేమ పరిషత్ చాలా తీవ్రంగా పరిగణిస్తుందని, జరిగిన అన్యాయంపై జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు కుంజా శ్రీను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, అరుణ కుమారి, దుర్గ భవానీ, మృతురాలి కుటుంబికులు ఉన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు.



**– ఆరోగ్యకరమైన అలవాట్లే వ్యాధులను దూరం చేస్తాయి**

**డాక్టర్ అడబాల మాధవి, గైనకాలజిస్ట్**

**కాకినాడ,మేజర్‌న్యూస్** : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ నివారణ మరియు బాలికల సాధారణ సమస్యల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. క్యాన్సర్ అవగాహన మాసోత్సవాలలో భాగంగా యుక్తవయస్సులో బాలికలకు రొమ్ము క్యాన్సర్ నివారణ మరియు మహిళల సాధారణ సమస్యలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నాయుడు అధ్యక్షత వహించగా, గౌరవ అతిథిగా ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, ముఖ్యఅతిథిగా ఆత్మీయ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అడబాల మాధవి విచ్చేశారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఈ విధమైన అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని, ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలపై ప్రసంగించారు. ముఖ్య అతిథి డాక్టర్ మాధవి మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ రొమ్ము కణజాలంలో కణాలు అసాధారణంగా మరియు అదుపులేకుండా పెరగడం వలన ఏర్పడే కణితి (గడ్డ) రొమ్ము క్యాన్సర్. ఇది శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చు అని వివరించారు వ్యాధి లక్షణాలను తెలియజేశారు. రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ,హార్మోన్ థెరపీ,టార్గెటెడ్ థెరపీ వంటి అంశాలతో పాటు, క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు స్త్రీ సంబంధమైన సాధారణ వ్యాధుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్, ఐ డి ఏ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఈనెల 24, 25న కె.గంగవరంలో మెగా ఉచిత వైద్య శిబిరం



కె.గంగవరం,మేజర్‌న్యూస్ :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం గంగవరంలో ఈనెల 24,25 తేదీల్లో రెండు రోజులు పాటు మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయం తెలిపింది. కె.గంగవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరం పైప్ లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, టీ త్రి హాస్పిటల్స్,ఫౌండేషన్ బెంగళూరు ఆధ్వర్యంలో జరగనుంది. ఈఉచిత వైద్యశిబిరాన్ని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ప్రారంభిస్తారు. ఈవైద్యశిబిరంలో అనుభవ జ్ఞులైన వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారు. బిపి, షుగర్, ఇఎన్‌టి,మెడ/ తల వైద్య పరీక్షలు, స్త్రీ వ్యాధుల నిపుణులు, గర్భాశయ క్యాన్సర్,రొమ్ము ఆరోగ్యం, బిఎసి శిక్షణ, పురుషులకు ప్రొస్టేట్ ఇతర ఆరోగ్య పరీక్షలు,కంటిపరీక్షలు, ఉచిత కళ్ళజోళ్ళు, దంత పరీక్షలు, గమ్ వ్యాధుల అవగాహన, ఫిజియోథెరపీ నొప్పులు తదితర సేవలు అందిస్తారు. అలాగే ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు సిబిసి, ఆర్‌బిసి, బ్లడ్ గ్రూప్, ఈసీజీ, డిజిటల్ ఎక్సరే, కళ్ళజోడులు పంపిణీ,మందులు ఉచితంగా అందిస్తారు. అలాగే బీపీ,షుగర్,ఊబకాయం,క్యాన్సర్, మహిళ,బాలల ఆరోగ్యం తదితర వ్యాధులుపై అవగాహన కల్పిస్తారు. పూర్తి స్థాయి వైద్య పరికరాలు,మొబైల్ హాస్పిటల్ వాహనంతో సేవలు అందిస్తారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కె గంగవరం, సత్యవాడ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సుభాష్ కార్యాలయం పేర్కొంది.

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**పెద్దాపురం, మేజర్‌న్యూస్** : పెద్దాపురంలో ఈ నెల 25, 26 తేదిలలో కాకినాడ జిల్లా 12వ మహాసభలు విజయవంతం చేయడానికి కృషి చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషుబాబ్జి అన్నారు. యాసలపు సూర్యారావు భవనంలో జరిగిన సమావేశానికి దువ్వా శేషుబాబ్జి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో కార్మికులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని, కావున భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేస్తామని ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి చెబుతున్నా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై ఆయన మాట్లాడారు. సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ, సిఐటియు నాయకులు క్రాంతికుమార్, శ్రీనివాస్, సూరిబాబు, టి.ఎల్.పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైన్‌షాపులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాజప్ప



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణం లో వైన్ షాపులను శాసన సభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప తనిఖీ చేసి ఎమ్మార్పి రేట్లకు అమ్ముతున్నారా, లేదా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మార్పి ధరకే మద్యం అమ్మకాలు కొనసాగించాలని, కల్తీ మద్యం అమ్మకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ తీసుకువచ్చిందని, ఆ యాప్ ద్వారానే అమ్మకాలు కొనసాగించాలని ఎమ్మెల్యే రాజప్ప సూచించారు. ఆయన వెంట టిడిపి యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్,పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, తదితరులు ఉన్నారు.